AUM SRI SAI RAM

# Sri Sathya Sai Seva Organisations
## Andhra Pradesh

Circular No. 21/SP/AP/2023 Dt. 30/06/2023

ఓం శ్రీ సాయిరాం

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులైన జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర సమన్వయకర్తలకు
ప్రేమ పూర్వక సాయిరాం.

## పర్తియాత్ర - వేదపఠనం

భగవాన్ బాబా వారి దివ్య అవతారోద్యమంలో, వేద సంరక్షణ, వేదోద్ధారణ, వేదవ్యాప్తి అతి ముఖ్యమైన అంశాలుగా, శ్రీవారే పలుమార్లు స్వయంగా సెలవిచ్చారు. శ్రీసత్యసాయి సేవా సంస్థలు, ఆంధ్రప్రదేశ్, వేదాధ్యయన విభాగం నుండి అనేక కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని మీ అందరికీ విదితమే. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో వేదము నేర్చుకొనుటకు online ద్వారా తగు ఏర్పాట్లు జరిగినవి. వీలున్న ప్రాంతాలలో offline ద్వారా వేదమంత్రాలు నేర్పటం జరుగుతోంది.జిల్లాల పర్తి యాత్రలలో భాగంగా ఆయా జిల్లాల నుండి వేదం సుస్వరంగా నేర్చుకుని, ప్రశాంతినిలయంలో వేద పఠనం గావించు మహిళలు, పురుషులు అనుసరించాల్సిన విధి విధానాలు కింద తెలియజేయటం జరిగింది.

1) వేదమంత్రాలు సుస్వరయుక్తంగా కంఠస్థం అయి ఉండటం మంచిది.
2) పుస్తకం చూడకుండా చెప్పగలిగే వ్యక్తులు మాత్రమే ముందు వరుసలో కూర్చోవలెను. ఆయా జిల్లాలలో నివాసం ఉండే వారు మాత్రమే ఆ జిల్లాల పర్తి యాత్రలలో భాగస్వామ్యం, లీడింగ్ లో ఉండగలరు.
3) మంత్రములు ముందుగా రాష్ట్ర సమన్వయకర్త సూచించినవే పఠించవలెను.
4) మంత్రములు బాగా సాధన చేసినవి, ప్రశాంతి నిలయంలో పఠించేవి మాత్రమే పఠించ వలెను.
5) మంత్రములు నేర్చుకున్నవి సాధన చేయుటకు, మరింత మంత్ర పటుత్వం కోసం రాష్ట్ర సమన్వయకర్త సూచించిన స్టేట్ వేదం ఫాకల్టీ సభ్యుని ద్వారా online ద్వారా, అవసరమైతే offline ద్వారా శిక్షణ అందించబడును.
6) వేదపఠనం పర్తి యాత్రలో భాగస్వామ్యం చేయాలనుకున్న ఆయా జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర సమన్వయ కర్తతో ముందుగా చర్చించి, వేదం టీం కు తగిన తర్ఫీదు అందించుటకు తగిన ఏర్పాట్లు చేసుకోగలరు.
7) ఇతర సందేహాలకు, సూచనలకు రాష్ట్ర వేద సమన్వయకర్త, Dr.కె. ఎస్ ఎస్. హరి ప్రసాద్ శర్మ గారిని (9440686888) సంప్రదించగలరు

సదా శ్రీ సత్య సాయి భగవానుని సేవలో

జైసాయిరాం.

RLKS

(ఆర్. లక్ష్మణరావు)

**R Lakshmana Rao** - State President, SSSSO AP రాష్ట్ర అధ్యక్షులు

9440168606 | Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001. | sp.ap@sssoindia.org rlaxmanarao@rediffmail.com